# రాష్ట్ర ఎన్నికల పరిశీలకుల పర్యటన..

**జడ్చర్లలో రిటర్నింగ్ కార్యాలయ పరిశీలన.. హన్వాడ మండలం దాచక్‌పల్లిలో ముఖాముఖి**



నామినేషన్ల స్ర్కూటిని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా సోమవారం జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్ర, పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునాగరన్‌తో కలిసి పరిశీలించారు. జడ్చర్ల నియోజకర్గ రిటర్నింగ్ ఎస్. మోహన్‌రావు, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్ ఉన్నారు.



దాచక్‌పల్లిలో ఓటర్లతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

**ఓటర్లతో ముఖాముఖి...** జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా, ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు, కలెక్టర్ ఇళక్కియా కరుణాగరన్‌లు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలం దాచక్‌పల్లిలో 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, గిరిజన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు.

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. స్వీప్ యాక్టివిటీ 2023 లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. అదేవిధంగా ఓటర్ గైడ్ అనే చిన్న పుస్తకాన్ని సైతం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారదేశం మాత్రమే నిలబడిందని. ప్రజాస్వామ్యం నిలబడాలంటే ప్రతి ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని అదేవిధంగా ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. ఓటరు తన ఓటును ఈ.వి.యం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి, ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎలా ఫిర్యాదు చేయాలి అనే కరదీపికను సైతం కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. గోడపత్రికను, కరదీపిక ను వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా పంచటం జరుగుతుందని తెలియజేశారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, యం.సి.యం.సి. నోడల్ అధికారి పి.సీతారామ్, డి.టి.ఒ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి కొండల్ రావు, సి.సెక్షన్ పర్యవేక్షకులు రమేష్ రెడ్డి, ఈ.డి.యం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

## కాంగ్రెస్ 6 గ్యారెంటిలు దేవుడెరుగు...

**గెలిచినా తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లోకి వెళ్లకుండా చూసుకోమ్మను**

**బీజేపీ గెలుపును వనపర్తిలో ఎవ్వరు ఆపలేరు**

**సమావేశంలో బీజేపీ అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిస్తూ కాంగ్రెస్ కేవలం డబ్బును నమ్ముకుందని. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామన్న ఆరు గ్యారెంటీల సంగతి దేవుడెరుగు.. ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఎంతమంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ లో పోకుండా ఆపగలుగుతారో గ్యారెంటీ ఇవ్వాలని వనపర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి. అనుజ్ఞ రెడ్డి ఆరోపించారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడుతూ వనపర్తిలో అధికార టిఆర్ఎస్ మంత్రి అభివృద్ధి మాటున అంతులేని అవినీతి, భూ ఆక్రమణలతో అవినీతి మయం చేశాడని. విజ్ఞులైన వనపర్తి ఓటర్లు ఆలోచన చేయాలని కోరారు. మంత్రి అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టి దోచుకున్న ప్రభుత్వ సొమ్మునంత కక్కించే బాధ్యత బిజెపి పార్టీ తీసుకుంటుందన్నారు. ఒక్కసారి బిజెపికి అవకాశం కల్పిస్తామన్నారు. వనపర్తి గడ్డ పై బీజేపీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డా.ఏ రాజవర్దన్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్, అసెంబ్లీ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కమిటీల బాధ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, బి శ్రీశైలం, జింకల కృష్ణయ్య, బి.కుమారస్వామి, సీతారాములు, ఆర్.వెంకటేశ్వర రెడ్డి, గౌని హేమారెడ్డి, కేతూరి బుడ్డన్న, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, విష్ణువర్దన్‌రెడ్డి, శివారెడ్డి, చెన్నయ్య, బుచ్చిబాబుగౌడ్, మనివర్దన్, గోర్ల బాబురావు, బచ్చురాము, సుగురురాములు, రాయన్న, సాగర్, రాజశేఖర్‌గౌడ్, మండలఅధ్యక్షులు ఎద్దుల దేవేందర్, రమేష్, అజయ్‌గౌడ్, ఆంజనేయులు, వెంకటస్వామి, నవీన్‌రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి

## ఓటమి భయంతోనే గువ్వల డ్రామా..

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త:** అచ్చంపేటలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చోటు చేసుకున్న దాడి అప్రజాస్వామికమని, బీఆర్ఎస్ నాయకులు కుట్రలు కుతంత్రాలు పన్ని కాంగ్రెస్ నాయకులపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపర్చడం సిగ్గుచేటుకరమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దుయ్యబట్టారు. గువ్వల బాలరాజుకు ప్రజల బలం కోల్పోయి ఏ గ్రామానికి ప్రచారంకు వెళ్లిన మా గ్రామాలు అభివృద్ధి చేయలేదని, మా కుటుంబాలు బాగు పడలేదని, ప్రజలు ప్రశ్నిస్తుంటే జీర్ణించుకోలేక గువ్వల బాలరాజు రానున్న ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో ప్రజలకు డబ్బులు పంపిణీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్వయంగా వారికి ఇచ్చిన భద్రత సిబ్బంది వాహనంలోనే డబ్బు సంచులు తీసుకెళ్లడం జరుగు తుం దని, ఎన్నికల కమిషన్ నిబంధనలు, చెక్ పోస్టుల వద్ద వారికి సంబంధించిన వాహనాలను పోలీసు లు పట్టించుకోకపోవడమే మిటని ప్రశ్నించారు. అలాంటి వాహనాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూసి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపన పోలేదని ఆయన పేర్కొన్నారు. ఎవ్వరికి చెప్పిన ఫలితం లేదని, స్వ యంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు వెల్టూర్ గ్రామంలో ప్రచారం ముగించుకొని ఆ గ్రామం వద్ద డబ్బు సంచులతో వెళ్తున్న వాహనాన్ని గమనించి అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనాన్ని అడ్డుకున్నారని, వాహనంలో డబ్బులు తరలిస్తున్నారని చెబుతున్న కూడా పోలీసులు పట్టించుకోకుండా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. గువ్వల బాలరాజు మా కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని, ఆ గొడవల్లో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసి ఇష్టానుసారంగా దాడి చేసి తిరిగి మాపైననే ఆరోపణలు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. గువ్వల బాలరాజుకు గాయాలయ్యాయని అంటున్నారని, ఒక వేళ గాయాలైతే అక్కడి నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లకుండా స్వయంగా ఆయనే కారు నడుపుకొని ఇంటికి వెళ్లి గంట తర్వాత ప్రణాళిక ప్రకారం ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని అక్కడ డ్రామాలాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించడం అచ్చంపేటలో గువ్వల ఆడుతున్న డ్రామా అని ఆయన పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న దాడిని అచ్చంపేట ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలు తీర్పునిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13 ప్రభాతవార్త :** విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రతిభ కనబర్చిన యాదవ సామాజిక వర్గ విద్యార్థులకు/ అభ్యర్థులకు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలతో సన్మానించేందుకు నిర్ణయించినట్లు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు అంజన్నయాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ యాదవ్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో పదవ తరగతిలో జిల్లా టాపర్స్ ఇంటర్మీడియట్‌లో జిల్లా టాపర్స్, నీట్, ఐఐటి, ఎంసెట్‌లో బెస్ట్ ర్యాంకర్స్, సివిల్స్, గ్రూప్ 1, గ్రూప్ 2 ఇతర పోటీ పరీక్షలలో ఉద్యోగాలు సాధించిన వారు ప్రత్యేకమైన పదవులు పొందిన వారికి డిసెంబర్ నెలలో జరిగే కార్యక్రమంలో సన్మానించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు/ అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించి సమాచారాన్ని బత్తుల మల్లేష్ యాదవ్ సెల్. 9985880205, శ్రీశైలం యాదవ్ సెల్. 9492814871, అంజన్న యాదవ్ సెల్.7382824474 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి..!

**ఖాళీ అవుతున్న ప్రతిపక్షాలు...**

**బిఆర్ఎస్ లోకి చేరుతున్న కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు..**

**బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఏ పని మొదలు పెట్టిన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేయడం వల్లనే ఇన్ని అద్భుతాలు జరుగుతన్నాయని బిఆర్ఎస్ అభ్యర్థి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో ఖిల్లా ఘనపురం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆయిల్ ఫామ్ అడ్వైజర్ లక్ష్మారెడ్డి, రాష్ట్ర సహకార శాఖ డైరెక్టర్, మోడల పురుషోత్తం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సురేందర్ ల ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్, బిఎస్పీ నాయకులు, రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ రఘు, సర్పంచ్ రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ రఘు, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో 15 మంది డిఎస్పీ నాయకులు, గోపాల్ పేట మండలానికి చెందిన జెడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చంద్ర శేఖర్, చెందిన జెడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చంద్ర శేఖర్, మండల అధ్యక్షుడు కోదండం, గ్రామ అధ్యక్షులు గుండ్రతి రాజేష్ గౌడ్, గోపాల్, మాజీ మండల అధ్యక్షుడు బాలరాజు, ఆటో యూనియన్ సభ్యులు కాంగ్రెస్, వివిధ పార్టీల నుండి 52 మంది, జిల్లా కేంద్రం లోని 4వ వార్డు కురుమూర్తి, బాలరాజు, సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో 110 మంది యువకులు, 25 వ వార్డు అఖిలెందర్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ నాయకులు, జిల్లా కేంద్రానికి చెందిన 60 మంది ప్రజలు స్వచ్ఛందంగా వేరు వేరుగా మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మ్యానిఫెస్టో ఉందన్నారు. స్వరాష్ట్రం పాలన ఏర్పడిన తరువాత ఆదాయ వనరులు ఎట్లా పెరిగితే ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. కేసిఆర్ ఆరోగ్య రక్ష ద్వారా గరిష్ట పరిమితి రూ 15 లక్షల వరకు పెంపు, అన్ని ఆసరా పింఛన్లు దశల వారీగా రూ 5016 కు, దివ్యంగులు దశల వారీగా 6 వేలకు పెంపు చేస్తామని చెప్పిన ప్రతి పనిని బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని మంత్రి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, ఆయా మండలాల నాయకులు, ఆయా వార్డుల నాయకులు బేకరీ మన్యం, సంకెళ్ల బీరయ్య, వనపర్తి పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సక్క మహేష్, దాసరి రాజేష్, దాసరి కృష్ణ, మన్నెం, వంశీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు చేరికల

# పథకం ప్రకారమే నాపై దాడి...

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త:** పథకం ప్రకారమే నాపై కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దాడి చేశారని అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన నామినేషన్ వేసిన సందర్భంగా తరలివచ్చిన గులాభి శ్రేణులను చూసి నాపై దాడి చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలను వంశీకృష్ణ ప్రేరేపించారని ఆయన ఆరోపించారు. అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ కావాలనే ఉద్దేశ్యంతోనే మా ఫోటోగ్రాఫర్లపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపర్చి వారి వాహనాన్ని ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటి వరకు ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఇలాంటి దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలెవ్వరు సహనం కోల్పోవద్దని, నాపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే అయి ఉండి నాపై రాళ్లు దువ్వడం శ్రేయస్కరం కాదని, గులాభి కార్యకర్తలు ప్రచారంలో నిమజ్ఞనం కావాలన్నారు. అచ్చంపేటలో మరోసారి గులాభి జెండా ఎగురవేసి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుందామన్నారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు సహనం కోల్పోవద్దన్నారు. శనివారం అర్ధరాత్రి జరిగిన దాడిని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజానికాన్ని కోరారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, మాజీ చైర్మన్ తులసీరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, బల్మూర్ ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మివెంకట్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

# ఆల సమక్షంలో కారెక్కిన భవన నిర్మాణ కార్మికులు..

**భూత్పూర్, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(ఏఐటీయుసీ) అనుబంధంగా పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు ఆదివారం దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భూత్పూర్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక భవన్ నిర్మించి ఇచ్చేందుకు ఎమ్మెల్యే ఆల సమ్మతించారని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్మికుల సంక్షేమం పట్ల తగిన చిత్తశుద్ధి ఉన్నందున తాము తమ భవిష్యత్తు కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఏఐటీయుసి భవన నిర్మాణ కార్మిక సంఘం భూత్పూర్ మండల అధ్యక్షుడు యేశమోని శ్రీనివాసులు తెలిపారు. తనతో పాటు తమ సంఘం సభ్యులు దాదాపు 150మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరుకుని పలు పథకాలు అమలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో తాము చేస్తున్న అభివృద్ధి పథకాలే తమను విజయపథాన నడిపిస్తాయని అన్నారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్, ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం ప్రేమ్, గడ్డం రాములు, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం యాదయ్య, మైనార్టీ నాయకులు మొహ్మద్ ఆహ్మద్, యాసిన్, మూస బాలస్వామి, అజీజ్, జకీర్, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గడ్డం భీమస్వామి, సత్తూర్ రాకేష్‌గౌడ్, మునిస్వామి, దొబ్బలి శ్రీశైలం, బజారు పరుశురాం, మాల విఠల్‌దాస్ వెంకటేష్, మండి ఆటో వెంకటయ్య, మండి రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న భూత్పూర్ భవన నిర్మాణ కార్మికులు



మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో భవన నిర్మాణ కార్మికులు

## చెక్‌పోస్టులో తనిఖీ చేసిన ఎన్నికల అబ్జర్వర్ చౌహాన్, పోలీస్ అబ్జర్వర్ ధృవ్





చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న దృశ్యం

**కృష్ణ, నవంబరు 13 ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నారాయణపేట ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బిపి చౌహాన్, పోలీస్ అబ్జర్వర్ డిఐటి ధృవ్ సోమవారం మండలంలోని సరిహద్దు రాష్ట్ర చెక్‌పోస్టులను కృష్ణ బ్రిడ్జి, చేగుంట చెక్ పోస్టులను పరిశీలించారు. అక్కడ పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎక్సైజ్ సాయుధ బలగాలు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వాహనాల తనిఖీలు ఏ విధంగా చేస్తున్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకుని వాహనాల తనిఖీ రిజిస్టర్‌ను పరిశీలించారు. రిజిస్టర్‌లో ప్రతి వాహనం యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. వాహనాల తనిఖీలను పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

**గద్వాల ప్రతినిధి నవంబర్ 13 ప్రభాతవార్త :** కేటీ దొడ్డి మండలంలోని పాతపాలెం గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అనుమతి లేకుండా రేషన్‌బియ్యాన్ని తరలి స్తుంటే తనిఖీలో భాగంగా పట్టుబడ్డాయి ఒక బులోరో ఒక డీసీఎం వాహనాలపై కేసు నమోదు చేయడమైనది.1 బులోరోలో 24 క్వింటాల బియ్యం .ఒక డీసీఎంలో 90 క్వింటాలు బియ్యం ఉన్నాయి బులెరో డ్రైవర్ ఎరుకలి నవీన్, హనుమంతు, డీసీఎం డ్రైవర్ గోవిందు, ఓనర్ వీరన్నలా పై కేసు నమోదు చేసి విచారణ చేయనైనదని ఎస్సై వి వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ కురుమన్నను దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు



**చిన్నచింతకుంట, నవంబరు 13 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని ఎన్నికల పరిశీలకులు కుందన్ యాదవ్, తేజస్వి బాత్‌లు దర్శించుకున్నారు. శ్రీ కురుమూర్తికొండ ముఖద్వారం వద్దకు ఎన్నికల పరిశీలకులు చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఎన్నికల పరిశీలకులకు ఆశీర్వచనాలు ఇచ్చారు. వీరి వెంట తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ తిరుపతయ్య, ఆలయ అధికారులు ఉన్నారు.

# సాధారణ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని టీములు కృషి చేయాలి..

**గద్వాలప్రతినిధి, నవంబర్ 13 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని టీములు కృషి చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పి.వసంతకుమార్ , ఐఏఎస్ ఆదేశించారు. ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన సాధారణ పరిశీలకులు సోమవారం ఐడిఓసి కార్యాలయానికి చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అపూర్వ చౌహాన్ అదనపు కలెక్టర్ ఎల్‌బి పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిశీలకులు సి విజిల్, కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, మీడియా సెంటర్‌ను పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సివిజిల్ యాప్ ద్వారా ఎన్ని ఫిర్యాదు అందాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సివిజిల్ 58, టోల్ ఫ్రీ నెంబర్‌కు 796 కాల్స్ రేసీవ్ చేసుకుని ఫిర్యాదు చేసిన వాటిని నమోదు చేసుకుని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలంపూరు, గద్వాల నియోజకవర్గాల పరిధిలో ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదు చెక్‌పోస్టులు ద్వారా నిఘా ఏర్పాట్లు చేస్తామని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఎంసీఎంసీ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరుగుతుందన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల స్ర్కూటినీ కార్యక్రమంలో పరిశీలకులు పాల్గొని స్ర్కూటినీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం జనరల్ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రభావిత అంశం ఏదైనా ప్రజల దృష్టికి, పార్టీ నాయకుల దృష్టికి వస్తే తన మొబైల్ నెంబర్ 6300332716 కు సంబంధించిన ఫిర్యాదుకై నేరుగా తనని జెన్కోగెస్టు హౌస్ జూరాల నందు సంప్రదించవచ్చని, అలంపూర్ నియోజకవర్గం అయితే ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గద్వాల నియోజకవర్గం అయితే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు తనను సంప్రదించవచ్చని జనరల్ పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటబద్రప్ప, ఎంసిఎంసి నోడల్ ఆఫీసర్ చెన్నమ్మ, సి విజిల్ యాప్ నోడల్ అధికారి ప్రియాంక తదితరులు ఉన్నారు.





## కోయిల్‌సాగర్‌లో తగ్గిన నీటిమట్టం

**30.6ఫీట్లకు చేరిన నీటిమట్టం**

**దేవరకద్ర,నవంబరు 13 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు గత కొన్ని రోజులుగా తరలిస్తునారు.దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది.అయితే ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరగకుండా తగ్గుతుంది.ప్రాజెక్టులో ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 30.6ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా నిలిపివేశారు.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు..

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 13 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో వెలసిన శ్రీ ఉమా మహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. మంగళవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము 4.30 గం.లకు మహాన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని పలువురు భక్తులు స్వామివారికి అభిషేకం చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, భజన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 1 గం.లకు మహా మంగళహారతి అనంతరం కొల్లంపల్లి అనంతమమ దివంగ కుర్మిరెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానకర్తలుగా కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో ఆలయఅర్చకులు సిద్ధిరామయ్యస్వామి, ఆలయ కమిటి సభ్యులు వి.నరెందర్, ఆంజనే యులు, సూర్య,సివి ఆంజనేయులు, పోలేపల్లి అనంతకుమార్,బి. శ్రీనివాసులు,చిన్నకృష్ణయ్య,నారాయణ రెడ్డి, వి. అంజయ్య, సివి నవీన్, తిప్పిరెడ్డి, బి.నాగరాజు, పెద్దబోయ వెంకటయ్య, గుడిగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, అభిలాష్,వంశీ, బి.రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దీపావళి వేడుకలు..

**వైభవంగా వ్రతాలు,నోములు**

**దేవరకద్ర,నవంబరు 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఏడాది ఈ పండుగను ఘనం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే మండలంలోని ఆయా గ్రామాలలో ఈ ఏడాది కూడ దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఆయా దేవాలయాలలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.టపాసులను కాల్చారు.వ్యాపార దుకాణాలలో కూడ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణాలను వివిద పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆచారం ప్రకారం చాలా మంది తమ ఇళ్ళలో వ్రతాలు,నోములు జరుపుకొన్నారు.టపాసుల విక్రయాలతో వ్యాపార కూడళ్ళు కిటకిటలాడాయి.



## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**అమరచింత,నవంబర్ 13,ప్రభాతవార్త :** అమరచింత పట్టణానికి చెందిన టిఆర్ఎస్,టిడిపి పార్టీలకు చెందిన నాయకులతోపాటు యువకులు మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి,పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అమరచింత పట్టణ కాంగ్రెస్ నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె,కొంకని వాని పల్లి గ్రామాలలో టిఆర్ఎస్,బిజెపి నాయకులు యువకులు భారీగాకాంగ్రెస్లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు,తిరుమలేష్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జులేర్ అహ్మద్,తౌఫిక్,విష్ణు యాదవ్,పి విష్ణు,హనుమంతు నాయక్,దుబాయ్ మైను,ప్రకాశం,తిరుపతి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలుపుకై ఆలయంలో,పూజలు..

**కొత్తకోట,నవంబర్ 13,ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ స్టేజి సమీపంలో ఉన్న కోటిలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముచ్చటగా మూడవ సారి భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరోత్తం రెడ్డి,గ్రామ అధ్యక్షులు హెటల్ రాజు,శేఖర్ గౌడ్,శాంతన్న,శ్రీనివాస్ సాగర్,వెంకటేష్ సాగర్,కొత్త బొబ్బరన్న,నక్కల నరసింహ్మ,అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...

**నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి..**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 13,ప్రభాతవార్త :** గోపాల్ పేట మండలం పాల్కెపహాడ్ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రిలు 120 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు జెడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర రెడ్డి,ఎంపిపి సంధ్య తిరుపతయ్య, మండల అధ్యక్షులు కోదండం,గ్రామ అధ్యక్షుడు రాధాకృష్ణ రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ముందుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

**వీపనగండ్ల,నవంబర్ 14,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని గంగమ్మ దేవతను ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ దర్శించుకున్నారు.ప్రతి సంవత్సరం దీపావళి పండగకు గంగమ్మ జాతర మూడు రోజులు కొనసాగుతుంది.ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని గంగమ్మ దేవతను సత్యనారాయణ గౌడ్,ఎంపీపీ కమలేశ్వరరావు, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,ఎత్తం బాలస్వామి,మీసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో న్యాయవాది మృతి

**దేవరకద్ర,నవంబరు 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఓ న్యాయవాది గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు.వెంకటాయపల్లి గ్రామానికి చెందిన బంగారి శేఖర్ గత కొన్నేళ్లుగా హైద్రాబాద్‌లో ఉంటూ న్యాయవాదిగా పనిచేస్తున్నారు.అయితే ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు.అయితే మృతుడు బంగారి శేఖర్ పార్థీవ దేహాన్ని ఆయన స్వగ్రామమైన వెంకటాయపల్లి గ్రామానికి ఆదివారం తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.దీంతో వె ంకటాయపల్లిలో విషాధఛాయలు అలుముకొన్నాయి.మృతుడికి భార్య, కొడుకు,కూతురు ఉన్నారు.

# నేడు అనాకులం గోకులంలో గోవర్ధన పూజ...

### హాజరు కానున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త :** గోమాత సకల విశ్వమునకు తల్లివంటిది 33 కోట్ల దేవతలను పూజించిన ఫలం కలుగుతుందని అందుకే ప్రతి ఒక్కరిని గోపూజలో భాగస్వాములను చేసే లక్ష్యంతో ఈ నెల 14న మంగళవారం మక్తల్ మండలం పసుపుల సమీపంలోని అనాకులం, గురుకులం గోశాలలో (గోవర్ధనపూజ) గోపూజ నిర్వహిస్తున్నట్లు గోశాల నిర్వాహకులు రాధాకృష్ణభట్, రఘుప్రసన్న భట్ తెలిపారు. సోమవారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గోపూజ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కెవి రమణాచారి, మక్తల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. గోపాలకులందరూ చేరి గోవులకు ఆశ్రయమైన గోవర్ధన పర్వతాన్ని పూజిస్తున్నప్పుడు దేవేంద్రుడు రాళ్ల వర్షాన్ని కురిపిస్తాడు గోపాలకుడైన శ్రీకృష్ణ భగవానుడు గోవర్ధన పర్వతాన్ని తన ఎడమచేతి చిటికెన వేలుతో పైకి లేపి గోపాలకులందరిని రక్షిస్తాడని వారు తెలిపారు. అంతేకాక గోవులకు ఆశ్రయమైన గోవర్ధన పర్వతము వేరు కాదు నేను వేరు కాదు అని శ్రీకృష్ణపరమాత్మ చెప్పి ప్రతి సంవత్సరం గోవర్ధన పూజను ఆచరించమని ఆదేశిస్తాడు. అప్పటి నుంచి దీపావళి మరుసటి రోజున గోవర్ధన పూజను ఆచరించడం ఆనవాయితీగా వస్తున్న సత్సంప్రదాయమని అందుకే అనాకుల, గోకులం గోశాలలో ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా ఈనెల 14న మంగళవారం గోవర్ధన పూజ, శ్రీసూక్త హోమం అన్నదానం మొదలైన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. సుమారు 93 ఆవులు ఒకే దగ్గర ఉంటే అది ఒక క్షేత్రానికి సమానమని అనాకులం గోకులం గోశాల అంతకు మంచి గోమాతలు ఉన్న పరమ పవిత్రమైన దివ్య సన్నిధానం అని వారు తెలిపారు. సనాతన ధర్మ బంధువులందరు ఈనెల 14న జరిగే గోవర్ధన పూజలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించి గోమాత, గోపాలకృష్ణుడి సేవలో తరించి గోవర్ధనుడి అనుగ్రహమునకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.



రఘుప్రసన్నభట్

### బంగారు పతకం సాధించిన ఉషా విద్యార్థినీ, విద్యార్థులకు

## డిజీ స్పోర్ట్స్ వ్యవస్థాపకులకు ఘన సన్మానం

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు13 ప్రభాతవార్త :** ఉషా అనే క్రీడా తెలంగాణ రాష్ట్రక్రీడలలో ఒక భాగమని ఆయన తెలియజేశారు. ఉషా క్రీడ ఈనెల 10,11 తేదీలలో మహబూబాబాద్, తొర్రూర్ మండలంలో రాష్ట్రస్థాయి ఉష క్రీడా నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో జక్లర్ ప్రాంతానికి చెందిన శివ తండ్రి పేరు కురువ సిద్ధప్ప బంగారు పతకాన్ని సాధించారు. జక్లేర్ ప్రాంతానికి చెందిన ప్రవీణ్ వెండి పతకాన్ని సాధించారు. ఈర్లదిన్నె గ్రామానికి చెందిన ఎం.సుధా తల్లిపేరు ఎం. నరసమ్మ వెండి పతకాన్ని సాధించారు. బి. నందిని తల్లి నర్సింగమ్మ కాంస్య పతకాన్ని సాధించగా, బంగారు పతకం సాధించిన శివ జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ క్రీడా స్పోర్ట్స్ కోటాలో ఉన్నందున చాలా మందికి ఈ సర్టిఫికెట్స్‌పై చదువులకు ఉపయోగపడతాయని వారు తెలియజేశారు. అదేవిధంగా డ్రాగన్ షోటోఖాన్ కరాటేడు స్పోర్ట్స్ చిన్నారులు, అంతర్జాతీయ స్థాయి 11 దేశాలు తలబడే టోర్నమెంట్‌లో మక్తల్ ప్రాంతానికి చెందిన హరిప్రియ, బి. మాయ, వంశీ, తేజ, కేదార్‌లు ఈనెల 24,25,26 తేదీలలో విశాఖపట్టణంలో జరగబోయే కరాటే పోటీలలో తలపడనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జిమినర్ అమ్రేష్, ఉపాధ్యక్షులు అంజన్ ప్రసాద్, ఉష నారాయణపేట జిల్లా సెక్రెటరీ ఎండి సలీం, పాతర్చేడు హెడ్మాస్టర్ పి. ప్రవీణ్, పీఈటి ఈశ్వర్, మాస్టర్ శేఖర్, వెంకటేష్, ప్రవీణ్, శశాంక్‌రెడ్డి, ప్రవీణ్ తల్లిండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్‌ను శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం

## యాదవ సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు..

**వీపనగండ్లలో దీపావళి గంగమ్మ జాతర సందర్బంగా కబడ్డీ పోటీలు**



కబడ్డీ ఆటలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కమలేశ్వరరావు



కబడ్డీ పోటీలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు

**వీపనగండ్ల,నవంబర్ 14,ప్రభాతవార్త:** మండల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ జాతర పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్,ముంత శివ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఎంపీపీ కమలేశ్వరావు,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,కరుణాకర్ రెడ్డి,కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాపల సాయిబాబా,బెక్కం బిఆర్ఎస్ యువ నాయకుడు దారాసింగ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య,కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి,వైయస్ వెంకటయ్య,కావలి మహేష్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులకు క్రీడలు ఎంతో ఉత్సాహాన్ని,ఆరోగ్యాన్ని ఇస్తాయని,ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని గెలుపు ఓటమిని సమానంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు.బిఆర్ఎస్ యువ నాయకుడు శివ మాట్లాడుతూ,తాలూకా సందర్భంగా వారు అన్నారు.బిఆర్ఎస్ యువ నాయకుడు శివ మాట్లాడుతూ...తాలుకాస్థాయిలో జరుగుతున్న కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతకు ప్రథమ బహుమతి 10000/ రూపాయలు,షీల్డ్,ద్వితీయ జట్టుకు 8000 రూపాయలు షీల్డ్,తృతీయ జట్టుకు 5000,షీల్డ్ అందజేస్తున్నామని తెలియజేశారు.

## మినరల్ వాటర్ ఆటో కిందపడి బాలుడు మృతి..

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 13 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్‌లో ఓ బాలుడు పైనుంచి మినరల్ వాటర్ ఆటో దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళితే జడ్చర్ల మండల కేంద్రంలో సాయినగర్ కాలనీలో రోజులాగే నీళ్లు పట్టుకోవడానికి ఆటో వద్దకి వచ్చారు. ఈ క్రమంలో కొందరు నీళ్లు పట్టుకుని ఇంటికి వెళ్లగా, ఆటో వెనకాలే బాలుడు ఉన్న విషయాన్ని గమనించకుండా డ్రైవర్ వెనక్కి వెళ్లడంతో బాలుడిపై నుంచి ఆటో టైర్ వెళ్లింది. దీంతో తీవ్ర గాయాల పాలైన బాలుడిన దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. జడ్చర్లలో వాటర్ ట్యాంకర్ నిర్వాహకులు, మెంటల్ వాటర్ ఆటో డ్రైవర్‌లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, కనీస నిబంధనలు పాటించడం లేదని ఆందోళన చెందుతున్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టుకుని మున్సిపాలిటీలో వ్యాపారం నిర్వహిస్తున్నారని పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే, మినరల్ వాటర్ నిర్వాహకులు, యజమానులతో పాటు డ్రైవర్లకు కూడా నిబంధనలు పాటించేలా పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, దీంతో కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

## వీధిలైట్లు పంపిణీ చేసిన అబ్దుల్‌కలాం ఫౌండేషన్..

**కొల్లాపూర్,నవంబరు 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమరగిరి గ్రామంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీధిలైట్లు, దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇటీవల అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న అమరగిరి గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడారు. గ్రామస్తులు రామన్నతో మాట్లడుతూ గ్రామంలో చీకటైతే వీధిలైట్లు పడడం లేదని వారి దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించి గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో వీధిలైట్లను చలికాలం వస్తున్నందున పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వీధిలైట్లను, దుప్పట్లను అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న, భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు సతీమణి ఎల్లేని భారతి అమరగిరి ప్రజలకు అందజేశారు. అడగగానే స్పందించి తమ గ్రామంలో ఉన్న సమస్యను పరిష్కరించి వీధిలైట్లను దుప్పట్లను తమకు పంపిణీ చేసిన అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్నకు గ్రామస్తు లు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగోటం రామన్న, వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్, నాగరాజు, సాయి, మూర్తి, లాల్‌మొహ్మద్, సత్యం, సందీప్ యాదవ్, స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వీధిలైట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## అభివృద్ధి సంక్షేమానికి నాంది పలికింది బిఆర్ఎస్...

**రాష్ట్ర వ్యాప్తంగా వై ఎస్ ఆర్ సీపీ వాళ్లు చాలా మంది హైదరాబాద్ లో జాయిన్**

**బూజుల వెంకటేశ్వర్ రెడ్డి మాత్రం నాసమక్షంలో పార్టీలో చేరడం చాలా అనందం.. పలువురు వైఎస్ఆర్టిపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 13,ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమానికి నాంది పలికింది బిఆర్ఎస్ పార్టీ అని,రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆరి సీపీ వాళ్లు చాలా మంది హైదరాబాద్‌లో జాయిన్ అయ్యారని.న్యాయ వాది జూజుల వెంకటేశ్వర్ రెడ్డి మాత్రం నా సమక్షంలో పార్టీలో చేరడం చాలా అనందంగా ఉందని బిఆర్ఎస్ అభ్యర్థి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీసభ్యులు జూజుల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు జిల్లాఅధ్యక్షులు జశ్వంత్ రెడ్డి,రాజశేఖర్, ఆంజనేయులు,తిరుపతయ్య,దినేష్ రెడ్డి,శ్యామ్,నిరంజన్, శ్రీనివాసులు, కాంతయ్య,మాణిక్ రెడ్డి 50మంది నాయకులు నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మీ రాక గత అనుభవం ఎన్నికల్లో కాకుండా భవిష్యత్‌లొ కూడా ఉపయోగపడుతుందని, బాగాలేని దశ నుండి బాగు చేసే ప్రజల ముందు పెట్టామని,కాలం ఎల్లప్పుడు ఒకలా ఉండదని.దేశంలో కూడా సమూలమైన మార్పుకు గురి అవుతుందన్నారు.100 ఏండ్లలో జరగాల్సింది 10 ఏండ్లలో చేస్తే వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.పాత కొత్త అనే తేడా లేకుండా అందరం కలిసి పనిచేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన వైఎస్ఆర్టీపి నాయకులు

## దీపావళి సంబరాల్లో జిల్లా ఎస్పీ దంపతులు

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 13 ప్రభాతవార్త :** దీపావళి పండగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లాలోని తన క్యాంపు కార్యాలయంలో దీపాలు వెలిగించి సిబ్బందికి స్వీట్స్ పంచి ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీపావళిని చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండగ ప్రతి ఒక్కరి ఇంట్లోకి నూతన వెలుగులు తీసుకొచ్చే పండగ. అందరూ ఆరోగ్యం సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినం రోజున ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.



## దేవరకద్రలో బిజేపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**దేవరకద్ర,నవంబరు13 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం బిజేపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండప్రశాంత్‌రెడ్డి ఇంటి వద్ద ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండ ప్రశాంత్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**హోం మినిస్టర్ సమక్షంలో**

## బీఆర్ఎస్‌లో చేరిన సాధిక్..!!



**భూత్పూర్,నవంబర్ 13,ప్రభాతవార్త :** కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహ్మద్ సాధిక్ ఆదివారం రాష్ట్ర హోం మినిస్టర్ మహమూద్ అలీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులకు తగిన గుర్తింపులేదని,తెలంగాణ అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమని తలచి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినట్టు సాధిక్ అన్నారు.తనతో పాటు చాలా మంది మైనార్టీలు బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు.

## బాధితులను పరామర్శించిన ప్రమోద్ కుమార్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 13,ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పీర్లగుట్టకిచెందిన శ్రీనివాసులు,పవన్‌లను నియోజకవర్గ ఎన్నికలు సమన్వయ కర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి పరామర్శించారు. వెంట నాయకులు సంతోష్ కుమార్ యాదవ్ మహేష్ ఉన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి డ్రైవర్ యూనియన్ కార్యాలయం ప్రారంభం



**బాలానగర్,నవంబరు 13 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి డ్రైవర్ యూనియన్ కార్యాలయాన్ని బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్, బాలానగర్ మండల పార్టీ యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్, బాలానగర్ మండల పార్టీ నాయకులు కుర్వ శ్రీను, నరెందర్, మధు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో బాలానగర్ మండ కేంద్రంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి డ్రైవర్ యూనియన్ సభ్యులు,సురేష్, మంజునాయక్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ఉదయకుమార్, లింగం, దశరథ్, పవన్, సురేష్, కుమార్, మహెందర్, నర్సింలు, ఎల్లయ్య, జంగయ్య, కేశవులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక...



**వెల్దండ, నవంబర్ 13 ప్రభాతవార్త:**టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, అజహరుద్దిన్, రాములునాయక్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నియంత పాలనకు చరమగీతం పాడుదాం...

### -కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అచ్చంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త:**రాష్ట్రంలో, నియోజకవర్గంలో కొనసాగుతున్న నియంత, అరాచక పాలనకు చరమగీతం పాడుదామని అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని గాజర గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జెడ్పీటీసీ మా ట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు అతాలకుతలమవుతు న్నారని, నియంత పాలన నుంచి విముక్తి పొందేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆమె పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు సత్యం, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## అలంపూర్ బరిలో 18 మంది అభ్యర్థులు..

### ఏడుగురు నామినేషన్ల తిరస్కరణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి



**ఇటిక్యాల, నవంబరు 13 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 30వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తుండగా అభ్యర్థుల నుండి ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించారు. అందులో భాగంగా సోమవారం అభ్యర్థుల నామినేషన్ల పత్రాలను అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ పరిశీలించారు. అన్ని సక్రమంగా ఉన్న 18 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. నలుగురు జాతీయ, రాష్ట్ర పార్టీల నుండి వేసిన అభ్యర్థుల నామినేషన్ల పత్రాలకు ఎ ఫామ్ బి ఫామ్ లేకపోవడంతో తిరస్కరించినట్లు అదేవిధంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్‌లకు ప్రతిపాదికుల సంతకాలు లేకపోవడంతో వారి నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.

## మేఘారెడ్డి సమక్షంలో పోల్కేపాడు బిఆర్ఎస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామం నుంచి 62 మంది గ్రామ పెద్దలు, యువకులు సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యురాలు చిన్నమ్మ, రాములు, గువ్వల చెన్నయ్యలతో పాటు బిఎస్‌పి నుంచి యువకులు స్వామి, శ్రీకాంత్, చిన్నలతో పాటు గ్రామానికి చెందిన పెద్దలు యువకులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి తూడి మేఘా రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పదేళ్ల తెలంగాణ పాలనలో నిరుపేదలకు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి న్యాయం జరగలేదని.. విసిగి వేసారి మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు లక్ష్మీ మంజుల, చంద్రశేఖర్ రెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 14 నామినేషన్లను ఆమోదం..

### 5 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సోమవారం నామినేషన్ల స్క్రూటినీ ఉదయం నుండి వనపర్తి జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సమక్షంలో 19 మంది అభ్యర్థులకు సంబంధించి వచ్చిన మొత్తం 39 నామినేషన్లను నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని ఒక్కక్కటిగా పరిశీలించారు. పరిశీలన అనంతరం మొత్తం 19 మంది అభ్యర్థులలో 5 మంది అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో తిరస్కరించారు. మొత్తం 14 మంది అభ్యర్థుల నామినేషన్ లు ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతిరావు తెలియజేశారు.

## వ్యక్తిపై కేసు నమోదు..

**ఉండవల్లి, నవంబరు 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన వి. వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి వి. నాగిరెడ్డి తన పొలంలో బోరు నీళ్లతో ఉల్లిగడ్డ పొలానికి నీళ్లు కడుతుండగా వి. ఆంజనేయరెడ్డి వచ్చి బోర్లు నీ పొలంలో ఉండొచ్చు కానీ, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌లు నా పొలంలో ఉన్నాయి. కాబట్టి నీవు నీళ్లు కట్టునే హక్కులేదని దుర్భాషలాడుతూ వెంకటేశ్వర్‌రెడ్డిని చెప్పుతో చేయితో దాడిచేయగా వెంకటేశ్వర్‌రెడ్డి నోట్లో ముక్కులో రక్తం వచ్చేటట్లు కొట్టాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరిగింది. ఫిర్యాదుపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్నికల్లో బూత్ కమిటీల పాత్ర చాలా కీలకమైంది..



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీల పాత్ర చాలా కీలకమైందని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బూజల అనుజ్ఞ రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో వనపర్తి పట్టణ, మండల బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి హామీ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, 30 సంవత్సరాలుగా ఓట్ల రాజకీయాలకు వేదికై మరుగున పడ్డ మాదిగల ఏబిసిడి వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూత్రపాయ అంగీకారం జరుగుతుందన్నారు. వనపర్తిలో జరుగు తున్న అవినీతి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మత కలహాలు, అంతర్గత కుమ్ములాటలు దేశ సమగ్రతకు ఏ విధంగా భంగం వాటి ఉంటుందో తదితర విషయాలను ఓటర్లకు వివరించాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యుల పైనే ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు బలంగా పనిచేస్తే డిసెంబర్ 3న వెలువడే ఎన్నికల్లో వనపర్తి గడ్డ పై బిజెపి అభ్యర్థి గెలుపు తథ్యమని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కేతూరి బుద్దన్న, సీతారాములు, రామన్న వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిత్తారి ప్రభాకర్, కొమ్ము సామేలు, పెద్దిరాజు, సూగూరు రాములు, దాసరాజు, ప్రవీణ్, ఎద్దుల దేవేందర్, రాజశేఖర్ , శ్రీనివాసులు, చిన్న నరసింహ, సుబ్రహ్మణ్యం, విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండు నామినేషన్లను ఆమోదించిన రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్

**మక్తల్, నవంబరు 13 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గంలో 12 నామినేషన్లను ఆమోదించిన రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటిని చేయాల్సి ఉండగా షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం నుండి మక్తల్ తహసిల్దార్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులకు సంబంధించి వచ్చిన మొత్తం నామినేషన్లను నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని ఒక్కొక్కటిగా పరిశీలించారు. పరిశీలన అనంతరం మక్తల్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోగా ముగ్గురిని తిరస్కరించగా 12 నామినేషన్లు ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఏడు నామినేషన్లను ఆమోదించిన రిటర్నింగ్ అధికారి

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త :** నారాయణపేట నియోజకవర్గంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న నామినేష్ల స్క్రూటినీ చేయాల్సి ఉండగా షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం నుండి నారాయణపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులకు సంబంధించి వచ్చిన మొత్తం నామినేషన్లను నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని ఒక్కొక్కటిగా పరిశీలించారు. పరిశీలన అనంతరం నారాయణపేటలోని పదిమంది అభ్యర్థులలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో తిరస్కరించగా ఏడుమంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి తెలియజేశారు.

# ఎన్నికల సందర్భంగా గ్రామాలలో సిఏపిఎఫ్ కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్..

**గద్వాల ప్రతినిధి నవంబర్ 13 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ నియమావళి, ఓటు ప్రాదాన్యత పై పోలీస్ కళా బృందం ద్వారా ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్పి రితిరాజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై ఆనంద్ అధ్వర్యంలో సిఏపిఎఫ్ కేంద్రబలగాలు పోలీస్ కళా బృందం సభ్యులతో కలిసి సాయంత్రం జమ్మి చేడు, పూడూర్, అనంతపురం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరము ఆయా గ్రామాలలో పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు సి విజిల్ యాప్ గురించి యువకులకు ఎన్నికల కోడ్ నియమాలు, ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకి లోనూ కాకుండా వినియోగించుకోవడం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల్ రూరల్ ఎస్సై మాట్లాడుతూ.. ఈ నెల 30 వ తేదిన జరగబోయే శాసన సభ ఎన్నికలను గ్రామాలలో ఫ్రీ అండ్ ఫేర్ గా జరిగేందుకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామ ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామం లో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోబాలకు లోనూ కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా ప్రశాంత వాతావరణంను చెడగొట్టి గొడవలు సృష్టించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి నగదు, మద్యం, కానుకలను బహుమతుల రూపంలో ప్రలోబపెట్టడం, భయబ్రాంతులకు గురి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయటం, గొడవలు సృష్టించడం వంటివి చేస్తే పోలీసు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అలాగే వాటిని ప్రజలు పోటో విడియోస్ తీసి తమ మొబైల్స్‌లలో ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొన్న సి విజిల్ యాప్‌లో అప్లోడ్ చేసి పిర్యాదు చేస్తే సంభందిత అధికారులు 100 నిమిషాల లోపు చర్యలు తీసుకుంటారని అన్నారు. కళా బృందం సభ్యులు మాట్లాడుతూ విలువైన ఓటును ఎవ్వరు కూడ డబ్బులకు, మద్యానికి , ఇతర కానుకలకు ఆశపడి అమ్ముకోవద్దని, ఎవరైనా ఓటు వేయమని ప్రలోబాలకు గురి చేస్తే పోలీసులకు గానీ, లేదా సంబంధిత పోటోలు, వీడియోలు సి విజిల్ యాప్‌లో అప్లోడ్ చేస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అవగాహన కల్పించారు.

ఓటు యొక్క ప్రాముఖ్యతని గుర్చి పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు, ఇతర వ్యాపారాలు చేసే వారు ఎవరూ కూడ 50 వేల కు మొంచి నగదు గాని, బంగారం గాని రవాణా చెస్తే వాటికి సంభందించిన రశీదులు, సేల్స్ బిల్లులు తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో







కేంద్ర బలగాలు, కళా బృందం సభ్యులు, గద్వాల సీఐ, హెడ్ కానిస్టేబుల్ రాదమ్మ, హన్మంతు, కృష్ణ, రామంజనేయులు, సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించాలి..!

### కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం:కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

**ఇటిక్యాల, నవంబరు 13 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం నుండి సోమవారం ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని అలాగే తన ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా పత్రాన్ని నామినేషన్ పత్రం వెంట సమర్పించ లేదని ఆ అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని తిరస్కరించాలని లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నామినేషన్ల పరిశీలనలో కార్యక్రమంలో భాగంగా ఆర్‌ఓ కార్యాలయంలో పరిశీలిస్తుండగా కాంగ్రెస్, బిఎస్పీ, బిజెపి ఇతర పార్టీల నాయకుల సమక్షంలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తుండగా నామినేషన్ పత్రంలో పార్ట్ 3 రెండవ నమూనాలో ఎస్ అని నమోదు చేయాలని అందులో తాను పని చేస్తున్న కార్యాలయం పేరుకూడా రాయాల్సి ఉంటుందని అలాగే తన ఉద్యోగం రాజీనామా పత్రాన్ని కూడా పొందుపరచాల్సి ఉండగా ఇలాంటివేమీ లేవని ఏవిధంగా నామినేషన్ పత్రాన్ని తప్పులుగా నమోదు చేశారని అలాంటి నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించారని ఆరోపించారు. కార్యాలయంలో ఎన్నికల అధికారులు తీసిన విడియోలో కూడా బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ పత్రం పరిశీలనలో కూడా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఒప్పుకోలేదని కాసేపటికి అభ్యర్థి తరపు న్యాయవాది బయటకు వచ్చి ఇతరులకు ఫోన్‌చేసి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఇచ్చిన రాజీనామా పత్రాన్ని తీసుకొచ్చి నామినేషన్ ఎ త్రానికి జమ చేశారని ఆరోపించారు. అదేవిధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఎక్కడినుంచో ఫోన్ వచ్చిందని అందుకే నామినేషన్ రిజెక్ట్ చేయకుండా అనుమతి ఇచ్చారని సమస్యను ఎన్నికల అధికారి అబ్జర్వర్‌లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అధికార పార్టీ నాయకుల నుండి వచ్చిన ఒత్తిడితో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి విజయుడు నామినేషన్‌ను అలంపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించినట్లు చెప్పారని కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ అన్నారు. వాస్తవానికి అభ్యర్థి విజయుడు ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడని తన ఉద్యోగానికి రాజీనామా చేస్తే రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ నుండి రాజీనామా అనుమతి పత్రం ఉండాలని కానీ జిల్లా డిఆర్‌డిఎ అధికారులు ఇచ్చిన రాజీనామా అనుమతి పత్రాన్ని ఈరోజు హడావుడిగా తెచ్చారని వారు మండిపడ్డారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఆర్ఎస్ పార్టీ కనుసన్నల్లోనే పని చేస్తున్నారని ఆరోపిస్తూ మేము అన్ని పార్టీల నాయకులం ఖండిస్తున్నా మాకు సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి బయటకు వెళ్లిపోయారని వివరించారు. ఈ విషయంపై బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించేదాకా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ వెల్లడించారు. అంతకు ముందు బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తప్పుగా ఉన్న ఆమోదించడంతో ఆమె కారులో బయటకు వెళ్తుండగా కారును అడ్డగిస్తూ బిఎస్పీ, కాంగ్రెస్ ఇతర స్వతంత్ర అభ్యర్థులు అడ్డగించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

# గువ్వల బాలరాజు దిష్టిబొమ్మ దహనం..

**వంగూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచి భర్తను కొట్టి భార్య అరిచినట్లుగా బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు సృష్టించడం సిగ్గుచేటుకరమని అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య దుయ్యబట్టారు. శనివారం అర్ధరాత్రి కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, ఎంపీటీసీ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన, గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా క్యామ మల్లయ్య మాట్లాడుతూ అచ్చంపేట ప్రజలు గువ్వల బాలరాజు నటన చూస్తున్నారని, ఇకనైన డ్రామాలు మానుకొని ప్రజాస్వామ్య బద్దంగా అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ప్రచారాలు చేసుకోవాలన్నారు. ఓడిపోతామనే భయం మొదలైంది కాబట్టే ఇలాంటి డ్రామాలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన భయపడే ప్రసక్తే లేదని, జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్నది సాధించి అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరిరావు, చంద్రశేఖర్, శివశంకర్, రమేష్, మల్లేష్, గఫూర్ తదితరులు ఉన్నారు.



గువ్వల బాలరాజు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలి..

### రేవంత్‌రెడ్డిని కలిసేందుకు భారీగా తరలివెళ్లిన అలంపూర్ వాల్మీకులు

**ఇటిక్యాల, నవంబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ సోమవారం అలంపూర్ నియోజకవర్గం నుంచి 400ల వాహనాలలో వాల్మీకి సంఘం ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, నీలి శ్రీనివాసులు, మధునాయుడు ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గం నుండి దాదాపు 3 వేల మంది వాల్మీకి సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసేందుకు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బీచుపల్లి దగ్గర ఐక్య కార్యాచరణ కమిటి అధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ తెలంగాణలో 10 సంవత్సరాలుగా కెసిఆర్ వాల్మీకులను మోసం చేస్తూ వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించడం లేదని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశామని ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుండా అన్యాయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ఎన్నికలు జరుగుతుండగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇస్తే ఆ పార్టీకి మద్దతు ఇస్తామని వాల్మీకులు విన్నవించుకున్నారు.



బీచుపల్లి దగ్గర మాట్లాడుతున్న వాల్మీకి ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, వాల్మీకి సంఘం నాయకులు

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన గిరిజన నాయకులు..

**వెల్దండ, నవంబర్ 13 ప్రభాతవార్త:**ఎల్‌హెచ్‌పీఎస్ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. అభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్ పార్టీలో చేరడం శుభసూచికమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ ఎంపీపీ పుట్టరాంరెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రావు, దార్లకుమార్, అంజ్యానాయక్, నాయకులు నాగులునాయక్, భాస్కర్‌రావు, కుడుముల శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లక్పతీనాయక్, రవినాయక్, బాలునాయక్, రాజునాయక్, వెంకటయ్య, కొండలుయాదవ్ తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా:బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి

**వంగూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:**అచ్చంపేటలో జరిగిన సీఎం బహిరంగ సభ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు నామినేషన్ సందర్భంగా వచ్చిన ఆధరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుపై దాడి చేయడం సమంజసం కాదని, ఖబడ్దార్ కాంగ్రెస్‌నాయకుల్లారా అంటూ వంగూరు మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి జరిగిన దాడిని నియోజకవ్గ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే వాహనంలో డబ్బులు పంచుతున్నారనే ఆరోపణలు చేయడం సరికాదని, వాహనాన్ని అడ్డుకొని వాహనంలో డబ్బులు చూయించకుండా కట్టుకథలు అల్లడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతోపెట్టిన విద్య అన్నారు. వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిభ్రమించి గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటుకరమన్నారు. ప్రజాస్వామ్యం అనిపించేలా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి కానీ ఓడిపోతామనే భయంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం అప్రజాస్వామికమన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు ఆనంద్‌రెడ్డి, రాజారాంగారావు, నాయకులు నర్సింహ్మారెడ్డి, ఎల్లగౌడ్, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

## పుల్గర్ చర్లతో కబడి పోటీలు...



**వీపనగండ్ల, నవంబర్ 14, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల పరిధి కేంద్రంలోని పుల్గర్ చర్ల గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడు బాబు రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువకులు కబడ్డీ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని, గెలుపులు సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్, బాలరాజు, గణేష్, సుభాన్, రామచంద్ర, మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై కేసు నమోదు

**వెల్దండ, నవంబర్ 13 ప్రభాతవార్త:**ఈ నెల 5న మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామంలో కల్వకుర్తికి చెందిన పస్పుల జ్యోతి, ఆమె భర్త బాలరాజులు మేస్త్రీ పనులు ముగించుకొని తమ ద్విచక్ర వాహనంపై కల్వకుర్తికి వస్తుండగా, కొట్ర గ్రామానికి చెందిన ఉప్పు మధు తన ద్విచ్రకవాహనంపై కల్వకుర్తి నుంచి వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాద ఘటనలో జ్యోతి, బాలరాజులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వారిని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పస్పుల జ్యోతి, బాలరాజుల ఫిర్యాదు మేరకు ఉప్పు మధుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ, నవంబర్13 ప్రభాతవార్త:**మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీను కుమార్తె మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు హరికిషన్‌నాయక్‌లు పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, కదారి లక్ష్మయ్య, శ్రీశైలం, రామస్వామిగౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## తనిఖీలు ముమ్మరం చేసిన ఎన్నికల సిబ్బంది



**కొల్లాపూర్, నవంబరు 13 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల తనిఖీ నిమిత్తం పెద్దకొత్తపల్లి చెక్‌పోస్టు దగ్గర కొల్లాపూర్ అధికార పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సిబ్బంది, పోలీసులు హైద్రాబాద్ నుంచి కొల్లాపూర్ వస్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎన్నికల సిబ్బంది, పోలీసులు తనిఖీ నిమిత్తం ఆపడంతో తన వాహన తనిఖీకి ఎమ్మెల్యే పూర్తిగా సహకరించారు.

